రాగం : తాళం : గానం :
రచన : కె. హరనాథ్ సంగీతం : కె. రామాచారి

# 86. ఇది

ప ||
ఇది కొత్త పాటకు పల్లవి
మధుర గానామృత వల్లరి
ఇది కోటి వీణల సుస్వర నాదం
శత కోటి స్వరతంత్రుల సమ్మేళనం || ఇది ||

చ || 1
ప్రకృతికెల్ల హాయిగా ప్రణవగాన మధురమై
కుహూ కుహూ కోయిలమ్మ గళమెత్తి పాడగా
వనములోని చిలుకరాజు తీపి పలుకు పలుకగా
కొలనులోన రాజహంస జలకమాడి విహరింప || ఇది ||

చ || 2
పురివిప్పిన మయూరాలు పులకించి నాట్యమాడ
ప్రఫుల్లమౌ పుష్పాలు వసంతశోభ చాటగ
విరుల తరుల వీచికలు విహంగాల కిలకిలలు
హరిత పత్ర రమణీయత జగతి నెల్ల శోభింపగ || ఇది ||